# వేంగి లేదా తూర్పు చాళుక్యులు

1. రాజరాజనరేంద్రుని నుంచి 'నవఖండ వాడ అగ్రహారాన్ని పొందినవారు?

జ: **పావులూరి మల్లన** (గ్రూపు-2, 2008)

2. 'నరేంద్ర మృగేశ్వరాలయాలు' అనే పేరు తో 108 శివాలయాలను నిర్మించిన చాళుక్యరాజు? (గ్రూపు-2, 2008)

జ: **రెండో విజయాధిత్యుడు**

3. 'నందంపూడి' గ్రామాన్ని అగ్రహారంగా రాజరాజనరేంద్రుడు ఎవరికి దానం చేశాడు? (గ్రూపు-2, 2008)

జ: **నారాయణభట్టు**

4. దక్షిణ భారత రాజ్యాల్లో 'నావికాబల' ఆధిక్యతను ప్రదర్శించినవారు? జ: **చోళులు**

5. 'గుణకెనల్లాట', 'పరాచక్రరామ', 'త్రిపురా మర్త్య', 'మహేశ్వరుడు', 'వల్లభుడు' అనే బిరుదులున్న తూర్పు చాళుక్య రాజు?

జ: **గుణగ విజయాధిత్యుడు**

6. క్రీ.శ. 927లో గోదావరి నది ఒడ్డున రాజమహేంద్రపురం నిర్మించిన చాళుక్య రాజు? జ: **మొదటి అమ్మరాజు**

7. భారతీయ న్యాయశాస్త్రానికి ఆధారమైన 'యాజ్ఞవల్కస్మృతి'పై 'మితాక్షరీ' పేరుతో వ్యాఖ్యానం చేసింది?

జ: **విజ్ఞానేశ్వరుడు(సివిల్స్ ప్రిలిమ్స్ 1999)**

8. వేంగిచాళుక్యుల రాజభాష? జ: **తెలుగు**

9. 'స్థలమహాత్యాలు' అంటే?

జ: **స్థానిక దేవతల గురించి వివరించే కథలు**

10. 'గణిత సారసంగ్రహం' తెలుగులో రచిం చినవారు? జ: **పావులూరి మల్లన**

11. బెజవాడలో జైనుల కోసం 'నెడుంబ వసతి'ని నిర్మించినవారు?

జ: **అయ్యణమహాదేవి**

12. 'అభిలాషితార్థ చింతామణి' గ్రంథ రచయిత?

జ: **పశ్చిమ చాళుక్య సోమేశ్వరుడు**

13. విజయవాడ ఇంద్రకీలాద్రిపై 'పార్థీశ్వర దేవాలయాన్ని నిర్మించిన చాళుక్యరాజు?

జ: **మొదటి చాళుక్య భీముడు**

14. వేంగి చాళుక్యుల స్వతంత్ర రాజ్య స్థాపకుడు?

జ: **కుబ్జవిష్ణువర్థనుడు**

15. పిష్ఠపురం (పిఠాపురం) నుంచి 'వేంగీకి' రాజధానిని మార్చిన చాళుక్యరాజు?

జ: **జయసింహవల్లభుడు**

16. 'విక్రమార్కవిజయం'రచయిత?

జ: **పంపడు**

17. హెజ్జుంక లేదా పెర్జుంక పదాలు దేన్ని సూచిస్తాయి? జ: **పన్నులు**

18. తూర్పు చాళుక్యుల రాజ్య పరిపాలనలో 'సైన్యాధిపతి'ని ఏ విధంగా పిలిచేవారు?

జ: **సంధి విగ్రహాధికారి**

19. చాళుక్యుల కాలంలో 'కొదెన' అనే పన్నును ఏ వస్తువులపై విధించేవారు?

జ: **గొడుగుల తయారీ**

20. 'కుమారసంభవం' గ్రంథాన్ని నన్నె చోడుడు ఏ భాషలో రచించాడు?

జ: **తెలుగు**

21. వేములవాడ చాళుక్యుల ముఖ్య పట్టణం?

జ: **బోధన్**

22. నాడు, కొట్టం, విషయం అనే పదాలు దేన్ని సూచిస్తాయి?

జ: **రాజ్యపరిపాలనా విభాగాలు**

23. తూర్పు చాళుక్యుల కాలంలో 'నకరాలకు' (వర్తకశ్రేణులు) ప్రధాన కేంద్రం?

జ: **పెనుగొండ (పశ్చిమ గోదావరి జిల్లా)**

24. వేంగిచాళుక్యుల రాజుల్లో జైనమ తాభిమాని? జ: **విమలాధిత్యుడు**

25. సామర్లకోట సమీపంలో 'చాళుక్య భీమేశ్వరాలయాన్ని' నిర్మించిన తూర్పు చాళుక్యరాజు?

జ: **మొదటి చాళుక్య భీముడు**

26. కళ్యాణకారిక అనే వైద్యగ్రంథ రచయిత?

జ: **ఉగ్రాధిత్యుడు**

27. కటకాభరణ, సర్వలోకాశ్రయ అనే రెండు జైన ఆలయాలు నిర్మించిన చాళుక్య రాజు?

జ: **రెండో అమ్మరాజు**

28. వాగనుశాసనుడు అనే బిరుదు ఎవరి కుంది? జ: **నన్నయభట్టు**

29. బాదామీచాళుక్యుల రాజధాని?

జ: **వాతాపి**

30. నెల్లూరులో పాండురంగపురం నిర్మించిన పాండురంగడు ఎవరు? జ: **సేనాధిపతి**

31. ద్రాక్షారామ భీమేశ్వరాలయం నిర్మించిన చాళుక్యరాజు?

జ: **మొదటి చాళుక్య భీముడు**

32. తెలుగు భాషలో మొదటి శాసనం?

జ: **ధనుంజయుని 'కలమళ్ల శాసనం'**

33. కవిజనాశ్రయం రచయిత? జ: **రేచన**

34. 'విషమసిద్ధి' అనే బిరుదు ఏ చాళుక్య రాజుకుంది? జ: **కుబ్జవిష్ణువర్ధనుడు**

35. శైవమతంలో 'పాశుపత' విభాగాన్ని ఎవరు స్థాపించారు? జ: **లకులీశ్వరుడు**

36. రాష్ట్రకూటుల రాజధాని?

జ: **మాన్యఖేతం**

37. వేంగిచాళుక్యుల రాజచిహ్నం?

జ: **వరాహం**

38. రాష్ట్రకూట రాజ్యస్థాపకుడు?

జ: **దంతిదుర్గుడు**

39. ఎల్లోరాలోని ప్రసిద్ధి గాంచిన 'కైలాసనాథ శివాలయాన్ని' ఏ రాష్ట్రకూటరాజు నిర్మించాడు? జ: **మొదటి కృష్ణుడు**

40. ఉత్తర భారతదేశానికి చెందిన హర్షవ ర్థనుడిని జయించిన చాళుక్యరాజు?

జ: **రెండో పులకేశిన్**

41. పండితారాధ్య చరిత్ర 'బసవపురాణం' గ్రంథ రచయిత?

జ: **పాల్కురికి సోమనాథుడు**

42. నెల్లూరులో 'పాండురంగపురం' ఏ చాళుక్యరాజు కాలంలో నిర్మించారు?

జ: **గుణగవిజయాధిత్యుడు- III**

43. క్రీ.శ. (949-50)లో 'తక్కోళ యుద్ధం' ఎవరి మధ్య జరిగింది?

జ: **కృష్ణ -III (రాష్ట్రకూటరాజు) - పరాంతకచోళుని మధ్య**

44. వేంగి చాళుక్యుల పతనాంతరం - ఆంధ్రదేశాన్ని పాలించింది?

జ: **తెలుగు చోడులు**

45. 'తెలుగు చోడుల్లో' ప్రముఖుడు?

జ: **జటాచోడభీముడు**

46. నన్నయభట్టు ఆంధ్రమహాభారత రచనలో పాలు పంచుకున్న 'నారాయణ భట్టు' ఎవరి ఆస్థానంలో ఉండేవాడు?

జ: **ఆహవమల్ల మొదటి సోమేశ్వరుడు (కళ్యాణి చాళుక్యరాజు)**

47. తూర్పు చాళుక్యల కాలంలో 'భూమి శిస్తును' వసూలు చేసే ఉద్యోగులను ఏమని పిలిచేవారు? జ: **మన్నెయులు**

48. 'దౌహార్తిక' అంటే ఎవరు?

జ: **వాకిట కాపలాదారుడు**

49. చాళుక్యుల కాలంలో అంతఃపుర ఉద్యో గులను 'నియోగాలు' అనేవారు. వీరి అధిపతిని ఏమని పిలిచేవారు?

జ: **నియోగాధికృత**

50. వేములవాడ చాళుక్యుల వంశకర్త?

జ: **వినయాధిత్య యుద్ధమల్లుడు- I**

51. 'యశోధరచరితం', 'సాద్వోపనిషత్', 'యశస్థిలకచంపూ' వంటి గ్రంథాల రచ యిత? జః **సోమదేవసూరి**

52. 'ముదిగొండ చాళుక్యల్లో' ముఖ్యుడు?

జ: **మొదటి కుసుమాయుధుడు**

53. 'త్యాగధేనువు' అనే బిరుదున్న చాళుక్య రాజు? జ: **ఇంద్రభట్టారకుడు**

54. తూర్పు గోదావరి జిల్లా 'బిక్కవోలు'లో రాజరాజశ్వేర, గోలింగేశ్వర, చంద్రశేఖర దేవాలయాలను నిర్మించిన చాళుక్య రాజు?

జ: **గుణగవిజయాధిత్యుడు**

55. బెజవాడలో 'కార్తికేయ దేవాలయాన్ని' నిర్మించిన చాళుక్యరాజు?

జ: **యుద్ధమల్లుడు**

56. వేంగి చాళుక్యుల ఇష్ట దైవం?

జ: **మహాసేనుడు**

57. చైనా యాత్రికుడు 'హ్యూయాన్‌త్సాంగ్' ఏ చాళుక్యరాజు రాజ్యాన్ని సందర్శించాడు?

జ: **పులకేశి- II**

58. బిరుదాంకప్రోలు (బిక్కవోలు) అనే పట్ట ణాన్ని నిర్మించిన చాళుక్య రాజు?

జ: **గుణగ విజయాధిత్యుడు**

59. రాష్ట్రకూటుల రెండో కృష్ణుడిని జయించి, అతని సార్వభౌమ చిహ్నామైన పాళీధ్వజం గంగా-యమునల తోరణం గ్రహించిన చాళుక్య రాజు?

జ: **గుణగ విజయాధిత్యుడు**

60. కళ్యాణీ చాళుక్యుల రాజ్యస్థాపకుడు?

జ: **రెండో తైలపుడు**

61. 'కన్నడత్రయం' ఎవరు?

జ: **పంప, పొన్న, రణ్ణ**

62. క్రీ.శ. 10వ శతాబ్దంలో శాసనంలో విశాఖ పట్టణాన్ని ఎలా పేర్కొన్నారు?

జ: **కులోత్తుంగచోళ పట్టణం**

63.హిరణ్యగర్భదానాన్ని చేసిన రాష్ట్రకూట రాజు?

జ: **దంతి దుర్గుడు**

64. మత్తవిలాస ప్రహసనం సంస్కృత భాషలో ఏ పల్లవరాజు రచించాడు?

జ: **మహేంద్రవర్మన్ –I**

65. రాష్ట్రకూటుల పరిపాలనా భాగంలో రాష్ట్రానికి అధిపతిని ఏమని పిలుస్తారు?

జ: **రాష్ట్రపతి**

66. ఏ రాష్ట్ర కూట రాజు తన రాజధానిని 'ఎల్లో రా' నుంచి మాన్యఖేతకు మార్చాడు?

జ: **ఒకటో అమోఘవర్షుడు**

67. 'జీవక చింతామణి' అనే వైద్యగ్రంథాన్ని ఎవరు రచించారు?

జ: **తిరుత్తక్క దేవర అనే జైనగురువు**

68. ఆంధ్రమహాభారతంలో 'ఆదిపర్వాన్ని' ఎవరు రచించారు? జ: **నన్నయభట్టు**

69. 'మణిగ్రామం' అనే పదం దేన్ని విశదీకరిస్తుంది? జ: **వర్తక శ్రేణులు**

70. 'దేవదాసీ' అంటే?

జ: **దేవుడికి అంకితమైన స్త్రీ**

71. బ్రహ్మదేవ 'ఇనాం'లు అంటే?

జ: **బ్రాహ్మణ పండితులకు రాజు భూమిని ఇవ్వడం**

72. గద్యాణాలు, కలంజులు, కాసు, పణం, ద్ర మ్ములు అనే పదాలు దేన్ని సూచిస్తాయి?

జ: **బంగారు నాణేలు**

73. 'పంచతంత్ర గ్రంథ రచయిత?

జ: **విష్ణుశర్మ**

74. భైరవుని కొండగుహాలయాలు ఎవరి కాలానికి చెందినవి? జ: **విష్ణుకుండినులు**

75. పూరీలోని జగన్నాధస్వామి, భువనేశ్వర్ లోని లింగరాజ ఆలయాలను ఎవరు నిర్మించారు?

జ: **అనంతవర్మ చోడగంగ**

76. బాదామీ చాళుక్యుల దేవాలయ వాస్తు శైలిని ఏమంటారు? జ: **వేసర శైలి**

77. రెండోపులకేసి ,మొదటి మహేంద్రవర్మ మధ్య ఏ యుద్ధం జరిగింది?

జ: **పుల్లలూరు**

78. సుప్రసిద్ధ మత సంస్కర్త 'బసవేశ్వరుడు' ఏ రాజుల కాలం నాటి వాడు?

జ: **కళ్యాణీ చాళుక్యులు**

79. 'చతుర్వర్గ చింతామణి' గ్రంథ రచయిత?

జ: **హేమాద్రి**

80. కవి రాజమార్గ రత్నమాలిక గ్రంథాలను ఏ రాష్ట్రకూట రాజు రచించాడు?

జ: **మొదటి అమోఘవర్షుడు**

81. 'శక్తివర్మన్ చాళుక్య చంద్ర' పేరున్న బంగారు నాణేలు ఆంధ్రదేశంలో ఎక్కడ లభిం చాయి?

జ: **మచిలీపట్నం (కృష్ణాజిల్లా)**

82. తెలుగుభాషలో మొదటి వ్యాకరణ గ్రంథం ఆంధ్ర శబ్ద చింతామణి గ్రంథ కర్త?

జ: **నన్నయభట్టు**

83. భీమేశ్వర పురాణం రచయిత?

జ: **వేములవాడ భీమకవి**

84. తూర్పు చాళుక్యుల కాలంలో 'గ్రామాధిపతి'ని ఏమని పిలిచేవారు?

జ: **ఊర్గవుండ**

85 .విశిష్టమైన 'చోళుల గ్రామ పరిపాలనాపద్ధతిని ప్రధానంగా ఏ శాసనం విశదీకరిస్తుంది?

జ: **పరాంతక చోళుని ఉత్తరమేరూర శాసనం**

86. పిఠాపురంలోని 'కుంతీమాధమస్వామి' ఆలయ నిర్మాత?

జ: **కుబ్జ విష్ణువర్ధనుడు**

87. ఆంధ్రదేశంలో తొలిసారి వైదిక విద్యల పోషణ కోసం 'ఘటికలనే ' ఉన్నత పాఠశాలను స్థాపించిన రాజవంశం?

జ: **విష్ణుకుండినులు**

88. వేంగీ చాళుక్యుల మొదటి రాజధాని?

జ: **పిష్ఠపురం (పిఠాపురం)**

89. రణస్థపూడి తామ్రశాసనం ప్రకారం 'పరమ బ్రాహ్మణ్య, పరమ మహేశ్వర' బిరుదులున్న చాళుక్య రాజు?

జ: **విమలాధిత్యుడు**

90. 'విక్రమాంక దేవ చరిత్ర' రచయిత?

జ: **బిల్హణుడు**

91. కదంబుల రాజధాని? జ: **బనవాసి**

92. 'వాతాపి కొండ' బిరుదున్న పల్లవరాజు?

జ: **మొదటి నరసింహవర్మ**

93. పారశీక రాజు ఖుస్రూ ఆస్థానానికి క్రీ.శ. 625లో రాయబారిని పంపిన చాళుక్య రాజు? జ: **రెండో పులకేశిన్**

94. క్రీ.శ. 1042లో 'కలిదిండి' యుద్ధం ఎవరి మధ్య జరిగింది?

జ: **కళ్యాణి రాజు మొదటి సోమేశ్వరవర్మ రాజరాజ నరేంద్రుడు మధ్య**

95. వేంగి చాళుక్య వంశంలో చివరి రాజు?

జ: **ఏడో విజయాధిత్యుడు**

96. ఎలిఫెంట ద్వీపంలో గుహాలయాలల్లోని త్రిమూర్తి విగ్రహం ఎవరి కాలంలో ప్రతిష్టించారు? జ: **రాష్ట్రకూటులు**

97. రాష్ట్రకూటుల రాజభాష?

జ: **సంస్కృతం**

98. 'పార్శ్వాభ్యుదయం' గ్రంథకర్త?

జ: **జినసేనుడు**

99. 'ఆది పురాణం' రచయిత జ. **పంప కవి**

100.'విశిష్టాద్వైత సిద్ధాంత కర్త'

జ. **శ్రీ రామానుచార్యుడు**

SAKSHI